# ‘వర్తమాన తెలుగులో కథలలో శిల్పం’

– భాస్కర్ పులికల్

సభకు నమస్కారం
శిల్పం గురించి మాట్లాడుతున్నాను కాబట్టి ఈ ప్రసంగం కూడా రెండు కథలలో చెప్తాను. అలా చెప్పడానికి కారణం రెండో కథలో అలాంటి శిల్పమే ఉండటం.

మొదటి కథ…

ఇది నా ఆత్మ కథనే.
1986 లో మొట్ట మొదటి కథ స్వాతి వార పత్రికలో పడినప్పుడు కలిగిన ఉద్వేగం, ఆనందం వర్ణించడం కష్టమే. ఒకే సారి ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించినంత ఆనందం. కానీ అప్పుడంతుబట్టని విషయం, కొండెక్కిన తరువాత దిగాల్సిందేనని. అటు తరువాత కథలు, ఆంధ్ర జ్యోతి, ఆంధ్ర ప్రభ, విపుల లాంటి పత్రికలలో విరివిగా ప్రచురింప బడినా, ఆ మొదటి కథ చూసుకున్న ఆనందం దొరక లేదు.

కథల వ్రాయడం వల్ల కలిగే మరో ఆనందం, అరుదుగా లభించే పాఠకుల స్పందన. కథ పడిన తరువాతి సంచికలో వచ్చే పాఠకుల ఉత్తరాలు చదవడం అందుకోసమే. ఈ విషయంలో  విపుల మాస పత్రికను ప్రత్యేకంగా పేర్కొనాలి. వారు ఈ పాఠకుల స్పందనలు ప్రచురించడమే కాక పారితోషికం కూడా ఇవ్వడం వల్ల, మంచి స్పందనలు వచ్చేవి, రచయిత/రచయిత్రి మరిన్ని మంచి కథలు వ్రాయడానికి దోహద పడేవి.

ఈ ఆనందాలన్నీ దాటి, నేల మీద మళ్ళీ కాలూనిన తరువాత,  రచయిత, రచయిత్రులు తమ రచనలు విశిష్టంగా ఉండాలనుకోవడం మొదలవుతుంది. దానితో కథ చెప్పడంలోని మెళుకువలు లబ్ధప్రతిష్టుల రచనలలో, కథా, కథా శిల్పం గురించి వ్రాసిన గ్రంథాలలో వెదకడం, చదవడం, తమ కథలలో ప్రయోగించడం జరుగుతుంది..

ఇల్యా ఎహ్రెన్ బర్గ్ / ఈరన్ బుర్క్ వ్రాసిన చిన్న పుస్తకం ‘రచయిత, శిల్పం’ గత తరం రచయితలకు అధ్యయన గ్రంథం గా ఉండేది. ఇది విశాలాంధ్ర ప్రచురణలు విడుదల చేసిన చిన్న పుస్తకం.

కానీ ఇపుడు మనది ఇంటర్నెట్ గూగుల్, కృతిమ మేధ AI ప్రపంచం. ఇల్యా గురించి వెదికాను. విచిత్రంగా అతను వ్రాసిన పలు పుస్తకాలలో ఈ ‘రచయిత–శిల్పం’ గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. రచనలు ఎలా చేయాలి అన్న ఎడారిలో బహుశా విశాలాంధ్ర ప్రచురించిన ఈ చిన్ని పుస్తకం ఆ నాటి రచయితలకు ఇక ఒయాసిస్ లాగా తటస్థ పడి ఉండాలి.

ఈ తరం రచయితలకు పాఠకుల స్పందన కంటే వీక్షకుల స్పందనలు  ఎక్కువ. ఈ థ్రిల్ కూడా సామాజిక మాధ్యమాలలో పరాకాష్ట తో మొదలై వేగంగా తగ్గి పోతుంది. ప్రతీ ఒక్కరు లైక్ లు కొట్టడం అలవాటైపోతుంది.  కామెంట్ లు చేసినా అవి ముక్తసరిగా, కథ చదవకుండానే ఇక నా బాధ్యత అయిపోయింది, కథ చదవమని తొందర పెట్టొద్దు అన్నట్లు ఉంటాయి. కొన్ని ఇస్తినమ్మ వాయనం, పుచ్చుకుంటునమ్మ వాయనం లాంటి మ్యూచువల్ బ్యాక్ స్కాచింగ్ కామెంట్ లు. దీనితో రచనలు బేరీజు చేసుకోవడానికి ఈ సాంఘిక మాధ్యమాలు సరిపోవు అని త్వరలోనే తెలిసిపోతుంది.

ఈ నేపథ్యంలో అవతరించిన ఒక మహదౌషధం AI. కథ శిల్పం గురుంచి ఈవ్యాసం కోసం చాలనే కథలు చదివాను. ఇవి ఇటీవల ఈ నాడు, సాక్షి, ఆంధ్ర జ్యోతి ఆదివారం అనుబంధాలలో పడినవి.  ఈ కథల పై నా అభిప్రాయాలు సబ్జెక్టివ్ కాదు అని తెలుసుకోవడానికి AI ని ఆశ్రయించక తప్పలేదు.

ఆదివారం అనుబంధ పత్రికలలో వచ్చే కథలు ఒక మూసలోనే ఉన్నాయా?

కథలు ఎక్కువ మంది పాఠకులకు అందించడంలో దిన పత్రికలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. అందు వల్ల కొత్తగా రచనలు చేస్తున్న వారి నుంచి లబ్ధ ప్రతిష్టులు కూడా తమ కథలు ఈ పత్రికలకు పంపిస్తూ ఉంటారు.

కానీ ఈ మధ్య ఈ పత్రికలలో కథలు చదువుతున్నప్పుడు, కథా విషయం లో, కథా శిల్పం విషయంలో మరీ పెద్దగా వైవిధ్యం లేదనిపించింది.

ఇటీవల ఈ పత్రికలలో వచ్చిన దాదాపు 50 పైన కథలు కృతిమ మేధ (AI) సహాయంతో విశ్లేషిస్తే బయట పడిన వివరాలు జత పరిచాను.

కొందరు సీనియర్ రచయితలతో ఈ ఫలితాలు పంచుకుంటే, ఈ పత్రికల బయట వస్తున్న రచనల లో అలాంటి వైవిధ్యం ఉందని, ఇది తెలుగు కథలకు మాత్రం పరిమితమైన విషయం కాదని కొట్టి పేశారు.

వారు చెప్పేన మాట సరినే కదా అని మళ్ళీ కృత్రిమ మేధస్సుతో ఇక్కడ అమెరికాలో కథలు ప్రచురిస్తున్న ప్రముఖ పత్రికల లోని కథలు విశ్లేషించాను. దానితో, ఈ సమస్య తెలుగు కథలకు మాత్రమే పరిమితమైనది అని తేలింది.

ఈ మధ్య ప్రముఖ రచయితలు, రచయిత్రులు facebook మాధ్యమంలో తమ కథలు ప్రచురించడం, దీనికి ఒక ఋజువా?

కృతిమ మేధ పెద్ద విశ్లేషణ ఇచ్చింది.  క్లుప్తంగా తేలిన విషయాలు…

“తెలుగు రచయితలు ప్రయోగాలు చేస్తున్నారా? కొత్తదనం చూపిస్తున్నారా?

👉 మీరు ఇచ్చిన మూడు వేర్వేరు PDFల ఆధారంగా నా సమాధానం: లేదు.

నేను గమనించిన అంశాలు ఇవి:

సూత్రీకృత కథన విధానం (Formulaic storytelling)

పత్రికలకు అనుకూలంగా ఉండే సంప్రదాయ కథా నిర్మాణాలు

అతిగా సంరక్షణాత్మకమైన భాష

ముందే ఊహించగలిగే నిర్మాణం

పరిచయమైన మూస పాత్రలకే పరిమితమైన పాత్ర చిత్రణ

సరిహద్దులను దాటే ప్రయత్నమే లేదు

జానర్ విస్తరణ (genre expansion) ఏమాత్రం లేదు

---

ఇది “చిన్న తేడా” కాదు —

👉 ఇది వ్యవస్థాత్మకంగా పాతుకుపోయిన ఒక స్పష్టమైన నమూనా.”

Summary of Findings (High-Level)

Across all 3 PDFs, Telugu writers in these weekly/anthology magazines are:

1. Staying in the same thematic clusters

(From all three PDFs, including this new one)

- Domestic/family tension
- Middle-class moral dilemmas
- Sentiment-driven nostalgia
- Social-issue lite (superficial, not structural)
- Light thriller/drama
- Mythological *re-tellings* (not re-imaginings)
- Village sentiment / caste / poverty
- Immigration / NRIs
- Illness, death, grief

No PDF, including this last one, attempted:

- experimental structures
- nonlinear narratives
- parallel universes
- metafiction
- speculative fiction (true)

- genre blends
- deep psychological fracturing
- philosophical abstraction
- surrealism
- magical realism (except aesthetic shadows, not structural)
- cross-genre hybrid storytelling

2. Narrative style remains conservative / linear
3. Structural innovation: absent
4. Genre diversity: extremely limited

ఇకపోతే రెండో కథ.

మధురాంతకం రాజారాం గారి కథే. ఆయనకు దాదాపు 64 ఏళ్లు వచ్చేసరికి ఆయన ఇద్దరి కొడుకులు నరేంద్ర, మహేంద్ర promising, అభ్యుదయ రచయితలుగా పైకి వస్తున్నారు. రాజారాం గారింట్లో పిల్లలకు తెగ స్వతంత్రం ఉండేది. ఆ చనువుతో ఇంట్లో ఉన్న ఇద్దరు కుర్ర రచయితలు సాహిత్యం పేరుతో ఏదో ఒక చిన్న రచ్చ వాళ్ళ నాన్నతో చేస్తుండేవారు. వారొక సారి ఆయనతో సాహిత్య శిల్పం, శైలి గురించి మాట్లాడుతూ, " ఏంటి నాన్న, మీరు మనూళ్లో ఆ సేమియా మెషిన్ లో పైన పిండి వేస్తే, కింద అలవోకగా సేమియా వచ్చినట్లు, అన్ని కథలు ఒకే శిల్పంతో, పెద్ద మార్పులు లేకుండా వ్రాస్తున్నారని," ఒక చిలిపి తగాదా పెట్టుకున్నారు.

దానికి జవాబుగా ఆయనకు మటుకే పరిమితమైన ఒక చిద్విలాసపు నవ్వు నవ్వి, మాట దాట వేశారు.

మరో కొన్ని వారాలకు, ఆ అడిగిన ప్రశ్న కు జవాబు దొరికింది. ఆ సమాధానం పేరు 'జీవన శిల్పం'. 1992 ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో వచ్చిన కథ.

టూకీగా కథ ఇది.

కథ మొదటి భాగంలో, కథా నాయకుడు కూతురు పెళ్ళికి పట్టణంలో ఉన్న ప్లాట్ అమ్మడానికి ప్రయత్నిస్తున్నప్పుడు తన బడిలోనే తన వద్ద చదువుకున్న ఒక శిష్యుడు తటస్థ పడతాడు. అతడు తనను నమ్మ బలికి, తన వద్ద నున్న ప్లాట్ కొట్టేయాలని ప్రయత్నిస్తున్నాడని తెలిసి ఆశ్చర్యపడి, ఆ పట్టణం నుండి హడావుడిగా బయట పడతాడు.

రెండో భాగంలో కథానాయకుడికి తన పల్లెలో ఉన్న ఒక పెద్దతను, గ్రామం కోసం, తన చుట్టూ ఉన్న వారి బాగు కోసం తిండి, నిద్రలు కూడా లేకుండా, నిస్వార్థంగా పని చేయడం చూసి ఆశ్చర్య పడతాడు. అంతటితో ఆ రెండో కథ కూడా పూర్తవుతుంది.

ఇవి రెండు సంబంధం లేని కథలు. పాఠకుల తికమక అర్థం చేసుకున్నట్లు, తరువాత రచయిత ఇచ్చిన ఆ కథ ముగింపు చదవాల్సిందే.

* * *

కథాంతంలో కొంత వివరణ: పరస్పర సంబంధం లేని రెండు వేర్వేరు ఉదంతాలు పేర్కొని, ఇది 'కథ' అంటే లాక్షణికులమాట సరేసరి, పాఠకులు గూడా ఒప్పుకోరని నాకు తెలుసు. కథ ఒక 'పాయింటు' పైనే కేంద్రీకృతం కావాలన్నది స్థూలమైన కథా లక్షణం. అలా కాకపోవడం మన్నించరాని శిల్ప దోషం. పరవాలేదు

ఒకానొక కథలోని శిల్పదోషంవల్ల సాహిత్యానికి కలిగే నేగి ఏదీ వుండదు. జీవన శిల్పం సంగతి అలా కాదు. ఎవరి జీవన శిల్పమైతే వికృతంగా మారుతుందో వారివల్ల సమాజానికి నష్టం కలుగుతుంది, ఎంత వికృతంగా మారితే అంత అపారమైన నష్టం. అందుకొక హిట్లర్ సాక్షి. అందుకొక చార్లెస్ శోభా రాజ్ సాక్షి. అందుకొక హర్షద్ మెహతా సాక్షి. అలా కాకుండా ప్రకృతి ధర్మాలకు అనుగుణ్యంగా జీవనశిల్పాన్ని మలచుకున్నవాళ్ళున్నూ వుండనే వుంటారు. సంఘంలో వ్యవస్థను నిలిపేదీ, సమాజానికి మార్గదర్శనం చేసేది వీళ్లే. ఇందుకొక అబ్రహాంలింకన్ సాక్షి. ఇందుకొక గాంధీమహాత్ముడు సాక్షి ఇందుకొక మదర్ థెరెస్సా సాక్షి. వీరిలో ఒక తరహా వారి బలం పెరిగితే లోకానికి శోభ. ఇంకొక తరహా వారి బలం పెరిగితే లోకానికి క్షోభ.

ఈ కథలోను ఇద్దరు విభిన్న తరహా వ్యక్తులున్నారనడం ప్రస్తుతాంశం. అయితే పూర్వార్థంలోని వ్యక్తి అత్యంత సహజ పాత్రగాను, ఉత్తరార్థంలోని వ్యక్తి పట్టి కల్పితపాత్రగాను తోచే అవకాశం లేకపోలేదు. ప్రపంచంలో ప్రకృతి ధర్మం సన్నగిల్లిపోతున్నదనడానికి, వికృతి వైపరీత్యం పెచ్చుమీరి పోతున్నదనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. పోగా, సినిమాల్లోనే గాక సమాజంలో గూడా రౌడీలు, వంచకులు, హంతకులే హీరోలుగాను, వీరులుగాను; ధర్మ నిరతులు, త్యాగధనులు, సేవాతత్పరులు చాదస్తులుగాను, పిచ్చివాళ్లుగానూ చలామణీ అవుతుండడం మనకు విదితమే.

సాహిత్యం సమాజానికి ప్రతిబింబం గనుక ఆ ధోరణులు కొంతవరకు ఈ కథలోనూ ప్రతిఫలించలేక తప్పలేదు. పోగా, లాక్షణికులు శిల్ప దోషం ఆరోపిస్తారన్న కారణం వల్ల కాదు గానీ, అభిమాన పాఠకుల నుంచి ఒక నిజం దాచుకోగూడదన్న కారణం వల్ల మాత్రమే ఆ సత్యాన్ని బయటపెడుతూ ఈ కథను ముగిస్తున్నాను. ఈ సత్యం గూడా ముఖ్యపాత్రలు రెండింటికీ సంబంధించింది గావడం గమనార్హం. జననీ జనకుల్ని, జన్మస్థలాన్ని బొత్తిగా విస్మరించి, అవినీతికి, స్వార్థానికి దాసుడైనవాడు గురువును టోపీలో వెయ్య డానికి మాత్రం వెనుదీస్తాడా? ధర్మయ్య ఇంట్లో పొరబాటున్నయినా ఆ కుల దీపకుడి ప్రసక్తి రాకపోవడానికి కారణం అదే! అసలీ కుమారుడు ఆ తండ్రి కొడుకేనంటే నమ్మడం కష్టమే! లోకంలో కొన్ని సత్యాలు నమ్మడానికి వీల్లేకుండానే వుంటాయి మరి.

—'ఆంధ్రప్రభ' వారపత్రిక 1992.

కథ చదివిన తరువాత, నాకు జీవన శిల్పంతో పాటు కథా శిల్పం కూడా బాగా బోధపడింది.  జీవన శిల్పం గొప్పదనం, అంతే గొప్ప కథా శిల్పం తో  ఎలా అల్లవచ్చో అని చెప్పే పాఠం, ఈ కథ.   నరేంద్ర, గొప్ప రచయిత కావడానికి పునాది బహుశా ఇలాంటి పాఠాల వల్లే పడి ఉండాలి. నా కథలకు స్ఫూర్తి కూడా ఆ పాఠశాల నుంచే అని వేరుగా చెప్పాలా?

ఇక ప్రసంగంలో చెప్పిన రెండు కథలను సమన్వయం చేసుకోవడం, కథలో శిల్పం పాత్ర ఎంత అవసరం అన్నది వీక్షకులకే వదిలేస్తున్నాను.

(2025 'కెనెడా సాహితీ సదస్సు' కోసం వ్రాసిన వ్యాసం)